క్లుప్తంగా

ఉద్యోగులకు జీతాల చెల్లింపుపై హరీశ్‌రావు అక్కసు

హన్మకొండ: 'మా ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల జీతాలు ఆపి రైతుబంధు వేశాం.. మీ ప్రభుత్వం రైతుబంధు ఆపి ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు వేస్తారా' అని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించడం తమపై అక్కసు వెళ్లగక్కడమేనని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి, ప్రధాన కార్యదర్శి పట్టల విజయ్‌బాబు తెలిపారు. హరీశ్‌రావు వ్యాఖ్యలను గమనిస్తే ఉద్యోగులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంత బానిసలుగా చూసిందో ఇట్టే అర్థమవుతోందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిమితి లేకుండా పోడు భూములు, ఫాంహౌస్‌లకు రైతుబంధు వేసి ఒకటో తేదీన వేతనాలు రాకుండా చేసి ఉద్యోగుల జీవితాలతో ఆడుకుని ఇప్పుడు ఒకటో తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం జీతం వేస్తే హరీశ్‌రావుకు అభ్యంతరం చెప్పడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని పేర్కొన్నారు.

'కాకతీయ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ



హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని మచిలీబజార్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ రావుల సుదర్శన్ సేకరించి, రచించిన 'కాకతీయ సమగ్ర చరిత్ర' పుస్తకాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా వేయిస్తంభాల ఆలయ నాట్యమండప ప్రారంభోత్సవ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రావుల సుదర్శన్‌ను కేంద్ర మంత్రితో పాటు పలువురు అభినందించారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

14 మందికి కంటి శస్త్ర చికిత్సలు

కాజీపేట: కాజీపేట పట్టణంలోని డాక్టర్ విశ్వనాథ రావు ఆస్పత్రి ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 14 మందికి శనివారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ సుస్మిత వివిధ పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు చేశారు. కార్యక్రమంలో కె.నరేష్‌తో పాటు సిబ్బంది సేవలు అందించారు.

మైనారిటీ గురుకులాల్లో నాణ్యమైన విద్య

న్యూశాయంపేట: పేద మైనారిటీ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వరంగల్ (జీ)2 బాలికల గురుకులం ప్రిన్సిపాల్ టి.నీలిమా దేవి కోరారు. వరంగల్ శంభునిపేట దూపకుంట రోడ్డులోని మైనారిటీ బాలికల గురుకులంలో శనివారం ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. గురుకులంలో అడ్మిషన్ల సంఖ్య పెంచేందుకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని విద్యార్థినుల తల్లిదండ్రులకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

కాశిబుగ్గ: ఇండియన్ ఆర్మీ కానిస్టేబుల్, ఎస్‌ఎస్‌సీ ఫోర్‌జీ అభ్యర్థులు ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఫిట్‌నెస్ ట్రైనర్ కీసరి రాజు శనివారం ఒక ప్రకటనలో కోరారు. కేవీఆర్ ఫిట్‌నెస్ ఆధ్వర్యంలో ఈనెల 13నుంచి ఓ సిటీ మైదానంలో ఎస్‌ఎస్‌సీ ఫోర్‌జీ, ఇండియన్ ఆర్మీ కానిస్టేబుళ్లకు సంబంధించిన ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 91332 24565 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

అభిమాని బిడ్డకు పేరు పెట్టిన మంత్రి సురేఖ

వరంగల్: వరంగల్ 36వ డివిజన్ చింతల ప్రాంతానికి చెందిన కొండా దంపతులు అభిమాని భార్గవి – అనిల్ దంపతుల కుమార్తెకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ 'సమీక్ష' అని నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అని అన్నారు.

సంస్థ అభివృద్ధికి సహకారం అందించండి

న్యూశాయంపేట: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిరుపేదలకు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న ముస్లిం వెల్ఫేర్ సొసైటీకి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని సంస్థ బాధ్యులు కోరారు. ఈమేరకు హనుమకొండ చోటీ మసీదులో నిర్మించిన భవనాన్ని ప్రారంభించేందుకు శుక్రవారం సాయంత్రం విచ్చేసిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మహ్మద్ సిరాజ్ అహ్మద్, జలాలుద్దీన్ అక్బర్, రియాజ్, మహ్మద్ అహ్మద్‌ఖాన్, మహ్మద్ హుస్సోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అతివలకు ఘన సన్మానం



కాజీపేట: శ్వేతార్క ఆలయంలో నృత్య కళాకారులను సన్మానిస్తున్న నిర్వాహకులు



ఎంజీఎం: పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న మహిళా వైద్యులు



కాశిబుగ్గ: సంరక్ష ఆస్పత్రిలో మహిళా దినోత్సవంలో వైద్యులు, సిబ్బంది

కాజీపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అతివలను పలువురు సన్మానించారు. కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్య క్షేత్రంలో నృత్య కళాకారులను ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు శనివారం సన్మానించారు. మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని శనివారం తెల్లవారుజాము వరకు నృత్య దర్శకురాలు తాడూరి రేణుక, పరావస్తు హర్షిని, దేవులపల్లి శ్రీవిద్య శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈక్రమంలో రేణుకతో పాటు శిష్యులను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో శనిగరపు రాజ్‌మోహన్, తుమ్మ శ్రీనివాస్, రజిత, ఉమాదేవి, సీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పారిశుద్ధ్య సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్ రెడ్డి కాజీపేట పోలీస్ స్టేషన్‌లో శనివారం సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సైలు లవన్‌కుమార్, శివకృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



కార్మికులను సన్మానిస్తున్న కాజీపేట పోలీసులు

మహిళా వైద్యులకు..

ఎంజీఎం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో వాసవి క్లబ్ కేసీజీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యరంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఆర్యవైశ్య మహిళా వైద్యులైన ఆశాదీప్తి, సరిత, సృజన, కీర్తి, సింధు, స్నిగ్ధ, హారిక, మేఘన, ఉషారాణి, శ్వేత, మాధవి, సూక్ష్మ, మానసను అభినందించారు. వేడుకల్లో భాగంగా పెద్దగూడురు శాయంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు విద్యార్థినులకు పర్సనల్ హైజీన్ కిట్స్, ఐరన్, మిటమిన్స్ మాత్రలు అందించారు. అలాగే పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ నరేష్‌కుమార్, సెక్రటరీ ప్రవీణ్, కోశాధికారి రవీందర్, రాజుకుమార్, చందు కృష్ణ, విఠల్ కృష్ణ, ముక్క ప్రవీణ్, పూర్ణ చందర్, తిరుపతి, ఈశ్వర్‌ప్రసాద్, గన్ను కృష్ణమూర్తి, శ్రవణ్, ముక్క దిలీప్, అఖిల్, అశోక్ పాల్గొన్నారు.

సంరక్ష ఆస్పత్రిలో మహిళా దినోత్సవం

కాశిబుగ్గ: వరంగల్ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. అనంతరం, మహిళా వైద్యులైన కేఎంసీ మాజీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, సీకేఎం మాజీ సూపరింటెండెంట్ పద్మ, ఐఎంఏ రాష్ట్ర సభ్యురాలు కస్తూరి ప్రమీల, డైరెక్టర్ ఉషారాణి, కార్డియాలజిస్ట్ మాధవి, ఫిజీషియన్ మేఘన, సర్జన్ శ్రావ్యను సన్మానించారు. వేడుకల్లో వైద్యులు ప్రసన్న, సరిత, సిబ్బంది విద్యాధరి, మౌనిక, జ్యోతి, తేజ, గౌతమి, ఝాన్సీ, నివేదిత, స్వర్ణలత, రజిత, స్వాతి, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా మాత ఉత్సవాల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కాజీపేట: కాజీపేట పట్టణంలో ఈనెల 11నుంచి మూడు రోజులపాటు జరగనున్న ఫాతిమా మాత ఉత్సవాలను విజయవంతం చేయాలని వరంగల్ మేత్రాసనం పీఠాధిపతి బిషప్ డాక్టర్ ఉడుముల బాల కోరారు. ఈమేరకు స్థానిక కెథిడ్రల్ చర్చి విచారణ గురువు ఫాదర్ కాసుమర్రెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులతో కలిసి వాల్‌పోస్టర్లను శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జ్ అనుకిరణ్, కెథిడ్రల్ చర్చి అధ్యక్షుడు బొక్క దయాసాగర్, ఫాదర్ జెరోమ్, ఫాదర్ సురేందర్, ఫాదర్ కరుణాకర్, రాజ్‌మోహన్ రావు, మథ్యూస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి, తదితరులు

దేవాలయాల్లో మహా అన్నదానం

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి గ్రామంలోని సోమేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం మహాన్నదానం చేశారు. ప్రతిఏటా మహాశివరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, దివ్యాంగుల సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివకుమార్, సుంచు కృష్ణ, సుంచు వీరాస్వామి, కొంతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కాజీపేట: అన్నదానం చేస్తున్న వినయ్‌భాస్కర్

కాశీ విశ్వేశ్వరాలయంలో అన్నపూజ

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ కాశీ విశ్వేశ్వరాలయంలోని కాశీ విశ్వేశ్వరుడికి ఆలయ అర్చకులు మంత్రోచ్ఛరణల మధ్య శనివారం అన్నపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యుడు, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, డాక్టర్ గోనె జగదీశ్వర్, ఓరుగంటి కొమురయ్య, మండల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డిని కలిసిన ఆరె సంఘం నాయకులు

హన్మకొండ: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని హనుమకొండ భవానీనగర్‌లోని స్వగృహంలో ఆరె సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఆరె సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్‌రావు, నాయకులు కరాబు రాజేశ్వర్ రావు, కొల్లూరి కండేరావు, పేర్వాల లింగమూర్తి, వాడికారి బాబురావు, లోనే దీపక్, గురుజాల నిరంజన్ రావు, హింగే భాస్కర్, తుమ్మనపల్లి శ్రీనివాస్, అవేలి శ్రీనివాస్, సిందే శ్రీనివాస్, అడగాని శివాజీ, శ్యాంరావు, వాడికారి రాజు, దౌతు బాజి అంజాజి పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన తూర్పు కార్పొరేటర్లు

వరంగల్: బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును వేర్వేరుగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో తూర్పునకు చెందిన కొంతమంది కార్పొరేటర్లు హైదరాబాద్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ, సిద్ధం రాజు, గందె కల్పన, బోగి సువర్ణ, నాయకులు ఉన్నారు.

ఎంపీ టికెట్ మాదిగలకే కేటాయించాలి

ఖిలా వరంగల్: వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను అన్ని పార్టీలు మాదిగలకే కేటాయించాలని మాదిగల హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) మండల అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని అంబేడ్కర్ నగర్ కాలనీలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వేల్పుల ప్రవీణ్, గాదె రారాజు, విక్రమ్, చేరాలు, ప్రవీణ్, అరుణ్, ప్రదీప్, శివ పాల్గొన్నారు.

మేనిఫెస్టో విడుదల

నయీంనగర్: ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్‌ను గెలిపించాలని నాయకులు కె.భాస్కర్, అనిల్, గద్దె అనిల్‌కుమార్, పరికి వేణు, అచ్చ విక్రమ్ కోరారు. ఈమేరకు హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థికి సంబంధించిన మేనిఫెస్టోను విడుదల చేశారు.

ఎర్రగట్టు దేవస్థాన మాజీ చైర్మన్ మృతి



సదానందం (ఫైల్)

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ పిట్టల సదానందం (52) శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ బల్సుకూరి శ్రీనివాస్, శీలం రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రారెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేశ్వర్‌రావు సందర్శించి నివాళులర్పించారు.

ఎంపీగా పోటీచేసే అవకాశం ఇప్పించండి

హన్మకొండ చౌరస్తా: బీఆర్‌ఎస్ తరఫున వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసే అవకాశం ఇప్పించాలని 8వ డివిజన్‌లోని ఇందిరానగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు సిరిమల్లె సదానందం కోరారు. ఈమేరకు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో చేరికలు

హన్మకొండ అర్బన్: ఓరుగల్లు పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని 60వ డివిజన్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు.

కూనంనేని సమక్షంలో సీపీఐలో..

న్యూశాయంపేట: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో హనుమకొండ జిల్లాకు చెందిన సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు వేల్పుల సారంగపాణి, కోమటి రమేష్, గుండు సత్యం తదితరులు శనివారం హైదరాబాద్‌లో సీపీఐలో చేరారు.

నగరంలో నేడు.. రేపు

నేడు సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష

మడికొండ: సైనిక్ పాఠశాలల్లో ప్రవేశాలకు ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ పాఠశాలలో 2024 –2025 విద్యా సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మడికొండ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు.

విద్యుత్‌కు అంతరాయం

హసన్‌పర్తి: చింతగట్టు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం 8.30గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ గంగారెడ్డి తెలిపారు. కేసీక్యాంప్, రామారం, భీమారం, కోమటిపల్లి, భద్రకాళినగర్, చింతగట్టు, ఎర్రగట్టు గుట్ట, కిట్స్ కళాశాల ఏరియా, హసన్‌పర్తి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

'మెపా' సమావేశం

హన్మకొండ: ఈనెల 10న ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) తెలంగాణ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ తెలిపారు. హైదరాబాద్ కోటి సమీపంలోని బీసీ భవన్‌లో ఆదివారం ఉదయం జరగనున్న సమావేశంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ప్రతినిధులు పాల్గొంటారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మెపా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోనున్నట్లు వివరించారు.

ఉచిత వైద్య శిబిరం

హసన్‌పర్తి: భీమారంలోని శ్రీమౌర్య ఆస్పత్రి ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలం అన్నాసాగరంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. డాక్టర్ మధుకర్, డాక్టర్ హిమబిందుతో పాటు పలువురు వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు చేస్తారని చెప్పారు. అనంతరం వారికి మందులు పంపిణీ చేశారు.

రేపు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ



న్యూశాయంపేట: రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కాజీపేట దర్గా పీఠాధిపతి సయ్యద్ గులామ్ అఫ్జల్ బియాబానీ (ఖుస్రూపాషా) చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన హజ్ కమిటీ సమావేశంలో నూతన చైర్మన్‌గా ఖుస్రుపాషాను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని నాంపల్లిలోని హజ్ హౌస్‌లోని కార్యాలయంలో ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ కాజీపేటకు చెందిన ఖుస్రూపాషా.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా పనిచేశారు.

నాలా విస్తరణ పనులు పూర్తిచేయాలి



నయీంనగర్: నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ నయీంనగర్ నాలా విస్తరణ, సైడ్ వాల్స్ ఏర్పాటు, పెద్దమోరీ బ్రిడ్జి విస్తరణ, పైపులైన్ ఏర్పాటు పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశించారు. పెద్ద మోరీ నాలా పనులను ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా వర్షాకాలంలో నయీంనగర్ ప్రాంతం వరదలతో ముంపునకు గురై ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇకనుంచి ఆ బాధలు ఉండవని చెప్పారు. కార్యక్రమంలో డీఈలు, ఏఈలు, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌రావు, రాహుల్‌రెడ్డి, ప్రదీప్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రైల్వే సంఘ్ నాయకులు

కాజీపేట రూరల్: హనుమకొండ ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కాజీపేట సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బొకే అందజేసి సన్మానించారు. అనంతరం రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీ జి.ప్రభురాజ్, అడిషనల్ డివిజనల్ సెక్రటరీ కె.మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మహ్మద్ అంకూస్, రైల్వే సంఘ్ సీడబ్ల్యూసీ సభ్యులు వెంకటనారాయణ, వెంకటరత్నం, కాజీపేట అన్ని బ్రాంచీల సెక్రటరీలు ముస్తాక్ హుస్సేన్, జగదీశ్వర్‌రావు, అభిలాష్, బల్విందర్‌సింగ్, చైర్మన్లు నర్సింగరావు, మాధవరావు, కె.రవి, కోటేశ్వర్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

ఆరె కులస్తుల అభివృద్ధికి సహకరిస్తా..

హన్మకొండ చౌరస్తా: ఆరె కులస్తుల జీవన స్థితిగతులపై తనకు పూర్తి అవగాహన ఉందని, వారి సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో హనుమకొండ జిల్లా ఆరె సంక్షేమ జిల్లా బాధ్యులు ఎమ్మెల్యేను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శివాజీ, కిషన్, కండేరావు, లింగమూర్తి, బాబురావు, రాజేశ్వర్, దీపక్, నిరంజన్, భాస్కర్, శ్రీనివాస్, శ్యామ్, రాజు, అంజాజీ పాల్గొన్నారు.

కేంద్ర ఫాసిస్ట్ విధానాలపై పోరాటం



మాట్లాడుతున్న నేదునూరి జ్యోతి

హసన్‌పర్తి: కేంద్ర ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలపై ప్రతిఒక్కరూ పోరాడాలని తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి సూచించారు. హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం మెజారిటీ వాదం పేరుతో మైనారిటీలు, వామపక్ష వాదులు, దళితులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మణిపూర్, అస్సాం రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాలు, వేధింపులను అరికట్టడంతో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహిళల ప్రాధాన్యత విషయంలో మిగతా ప్రజాస్వామ్య దేశాలతో పోల్చితే భారతదేశం వెనుకబడి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో సీపీఐ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, రాజమౌళి, దోమ రాకేష్, ఎర్ర కుమారస్వామి, శ్యాంసుందర్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, దోమ జ్యోతి, దాసు, సరోజన, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డీబీఎఫ్ ఆధ్వర్యంలో..

దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలం మడిపల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.


మహిళలు ప్రశ్నించే స్థాయికి ఎదగాలి




పండ్లు పంపిణీ చేస్తున్న అనితారెడ్డి

హన్మకొండ: మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టి ప్రశ్నించే స్థాయికి ఎదగాలని ప్రముఖ సామాజికవేత్త, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర వైస్ చైర్‌పర్సన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ కరుకాల అనితారెడ్డి సూచించారు. హనుమకొండ కేఎల్‌ఎన్ రెడ్డి కాలనీలోని స్వధార్ ఆశ్రమంలో నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్, అనురాగ్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వధార్ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమెను స్వధార్ ఆశ్రమ నిర్వాహకులు సన్మానించారు. అనంతరం ఆశ్రమంలో వసతి పొందుతున్న మహిళలకు అనితారెడ్డి పండ్లు, బ్రెడ్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. స్వధార్ ఆశ్రమ నిర్వాహకురాలు శైలజ, అరుణజ్యోతి పాల్గొన్నారు.

న్యూశాయంపేటలో అభివృద్ధి శూన్యం



ధ్వంసమైన సింగిల్ లేయర్ రోడ్డు



కచ్చా డ్రైయినేజీలో తచ్చాడుతున్న పందులు

- అధ్వానంగా అంతర్గత రోడ్లు
- అస్తవ్యస్తంగా మురుగునీటి కాల్వలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

కాజీపేట అర్బన్: కాజీపేట మండలంలోని న్యూశాయంపేట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గ్రేటర్ కార్పొరేషన్‌లో విలీనమైనా అభివృద్ధి చెందడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయాలని కోరినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో హడావుడిగా న్యూశాయంపేట ప్రధాన రహదారి నుంచి గ్రామంలోకి రోడ్డు పనులను ప్రారంభించారు. అయితే, సింగిల్ లేయర్‌తోనే సదరు కాంట్రాక్టర్ సరిపెట్టాడనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అస్తవస్తమైన మురుగునీటి కాల్వలతో స్థానికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి



న్యూశాయంపేటలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. అంతర్గత రోడ్లు లేక వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు రోడ్డుపైకి, ఇళ్లలోకి ప్రవహిస్తోంది. మురుగునీటిలో పందులు స్వైర విహారంతో దుర్వాసనతో స్థానికులు అనారోగ్యం బారిన పడుతున్నారు.

– పెరుగు సురేష్, న్యూశాయంపేట

దాతలకు ప్రోత్సాహకాలు అందజేస్తాం..

ఖిలా వరంగల్: గ్రామదేవత బొడ్రాయి ప్రతిష్ఠకు సహకరించిన దాతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు రంగశాయిపేట బొడ్రాయి ఉత్సవ కమిటీ కన్వీనర్, రిషినంద్ ట్రస్ట్ మెమోరియల్ అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్ తెలిపారు. ఉత్సవ కమిటీ ఇచ్చిన రశీదును 20వ తేదీలోపు ప్రత్యేక కౌంటర్లలో దాతలు అందజేయాలని సూచించారు. ఈమేరకు రంగశాయిపేట బొడ్రాయి ఉత్సవ కమిటీతో కలిసి కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. రసీదు ఆధారంగా ఈనెల 28న డ్రా తీయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రిషినంద్ ట్రస్ట్ ప్రతినిధులు శ్యామ్ సుందర్, కొల్లూరి స్వరూప, మండల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ బాధ్యులు

కాశీ విశ్వేశ్వరాలయం హుండీల లెక్కింపు



కాశిబుగ్గ: కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు సమర్పించిన కానుకల హుండీలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం లెక్కించారు. రూ.3,30,070 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, డాక్టర్ గోనె జగదీశ్వర్, మండల శ్రీరాములు, ఓరుగంటి కొమురయ్య, మామిడి ఈశ్వరయ్య, బోడకుంట్ల వైకుంఠం, రమేష్, జోగయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.